# కన్యరాశి

ఉత్తర 2, 3, 4, పాదములు, హస్త 1, 2, 3, 4 పాదములు, చిత్త 1, 2 పాదములు

ఈ రాశివారికి గురుడు జులై 13 వరకు 11 వ స్థానములో సువర్ణమూర్తి, తదుపరి సంవత్సరము అంతయు 12 వ స్థానములో తామ్రమూర్తి, శని ఈ సంవత్సర మంతయు 3 వ ఇంట సువర్ణమూర్తి, రాహువు జనవరి 29 వరకు 1 వ స్థానములో రజితమూర్తి, తదుపరి 12 వ ఇంట సువర్ణమూర్తి, కేతువు జనవరి 29 వరకు 7 వ ఇంట రజితమూర్తి, తదుపరి 6 వ ఇంట సువర్ణమూర్తి.

మొత్తము మీద ఈ రాశి వారికి గోచార రీత్యా పూర్తి అనుకూలము కాకున్నను, వ్యతిరేక ఫలితాలు మాత్రము లేవు. ఆర్ధిక విషయాలలో తగు జాగ్రత్తలు పాటించుట మంచిది. గురుడు జులై 14 వరకు శుభ ఫలితాలను ఇస్తాడు. సంఘములో గౌరవము, కీర్తి ప్రతిష్టలు వృద్ధి చెందుతాయి. అనుకున్న పనులు సత్వరమే పూర్తి చేసుకుంటారు. లోగడ వున్నా శత్రువులను సైతము మీ వాక్చాతుర్యము, మంచి మనసుతో జయించి మీవైపు తిప్పుకోగలుగుతారు. దైవిక అనుగ్రము మీకు తప్పక వుంటుంది. గురుని స్థాన చలనము వలన కొన్ని అనవసరమైన విషయములలో తలదూర్చి మీ నెత్తినెత్తుకొని కొంత ఇబ్బందులు పడుతారు. అపాత్రా దానము వలన ఇబ్బందులు పడుతారు.

చిన్న చిన్న వ్యవహారాలణు అనవసరముగా పెద్దదిగా చేసుకొని బాధపడుతారు. ఒక్కొక్క సారి మిత్రులను, మంచివాళ్ళతో కూడా విరోధములు తెచ్చుకుంటారు. ఆరోగ్య విషయములో కూడా కొంత జాగ్రత్త అవసరము, నరదృష్టి, నరఘోష ఎక్కువగా వుంటుంది, మానసిక అశాంతి కలుగుతుంది. గృహ నిర్మాణము, స్థల కొనుగోలు, ఆర్ధిక లావాదేవీలు కొంత మెలకువతో వ్యవహరించిన మంచిది. గతములో నిలిచిపోయి ఆస్తి విషయములు మీకు అనుకూలముగా వస్తాయి. దైవిక విషయములందు ఇంకా కాస్త మెరుగ్గా పాల్గొనుట మంచిది.

విద్యార్ధులు చదువుల విషయమై కొంత బద్దకము వదిలి, ఉత్సాహముగా పాల్గొనడము మేలు చేస్తుంది. రాజకీయనాయకులు ప్రత్యర్ధుల నుండి గట్టి పోటిని ఎదుర్కోవలసి వస్తుంది. కొంత నైరాశ్యములో ఉండటము అంతలోనే ఉత్సాహముగా పాల్గొనడము జరుగుతుంది. పై అధికారుల వలన మన్ననలు పొందుతారు, మీకు విరోధముగా వున్నా అధికారుల బదిలీలవలన కొంత ఊపిరి పీల్చుకుంటారు. విదేశీ ప్రయానములు జనవరి తరువాత సఫలమవుతాయి. కోళ్ళ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, నిర్మాణ రంగము వారికి కొంత పరీక్షా కాలము.

వీరు చండి పారాయణము, విష్ణు సహస్రనామ పారాయణము, సుబ్రహ్మణ్య ఆరాధనలు, గురు , రాహు, కేతు మూలమంత్ర జపములు చేయించుకొనుట మంచిది. స్త్రీలు సూర్య అష్టకము, శివ స్తోత్రములు పారాయణము మంచిది.



www.sakalapoojalu.com